జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 9 జూలై 2025 పేజీలు : 10

## అర్హులైన ప్రతి వ్యక్తిని ఓటరుగా నమోదు చేయాలి






# వైద్యం వికటించి బాలింత మృతి

డాక్టర్ శ్వేతా ప్రియాంక నిర్లక్ష్యమేనని బంధువుల, గ్రామస్తుల ఆరోపణ

ప్రాణం ఖరీదు రూ.12 లక్షలు

చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఘటన



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రియాంక హాస్పిటల్‌లో బాలింత మృతి చెందిన ఘటన కలకలం రేపుతోంది. నవ్వుతూ డెలివరీ కోసం ఆసుపత్రికి వచ్చిన రవ్వ రమ్య ( 30) అనే గర్భిణి, చికిత్సలో భాగంగా ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లిన గంటలోనే మృతి చెందినట్లు బంధువులు, గ్రామస్తులు తెలిపారు.ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం డెలివరీ కోసం రమ్యను ఆసుపత్రిలో చేర్పించామన్నారు. రమ్యను పరిశీలించిన డాక్టర్ శ్వేత ప్రియాంక తక్షణమే ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులకు సూచించినట్లు బంధువులు తెలిపారు. ఆపరిషన్ అనంతరం తల్లి, బిడ్డ క్షేమంగా ఉందని వైద్యురాలు ప్రియాంక చెప్పారని కొద్ది సేపటికే రమ్యకు పల్స్ రేట్ పడిపోయిందని, రక్తస్రావం, అవుతుందని హడావిడి చేస్తూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలంటూ డాక్టర్ చెప్పడంతో డాక్టర్ సూచన మేరకు రమ్య ను హైదరాబాద్ తరలించమన్నారు. హైదరాబాదులో రమ్యను పరీక్షించిన డాక్టర్లు అప్పటికి చనిపోయినట్లు నిర్ధారించారు. తల్లి బిడ్డ క్షేమంగానే ఉంది అని డాక్టర్ చెప్పిన కొద్దిసేపటికి పల్స్ రేట్ పడిపోవడం, రక్తస్రావం కావడం ఏంటని రమ్య మృతికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బంధువులు, గ్రామస్తులు ఆరోపిస్తూ ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు.

## ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు



తిరుమలగిరి పట్టణంలో జూలై 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి పట్టణంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్, జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.

## రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి



రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పిస్తుండడం పట్ల నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవానిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు.

# అర్హులైన ప్రతి వ్యక్తి ని ఓటరుగా నమోదు చేయాలి

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**

**ఓటర్ నమోదుపై బి ఎల్ ఓ లకు శిక్షణ**

**మిర్యాలగూడ, జులై 08,(ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అధికారులనుఆదేశించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్లో మిర్యాలగూడ నియోజకవర్గం లోని పట్టణ,మండల పరిధిలోని ఓటర్ల నమోదు,మార్పులు చేర్పులు, బి ఎల్ ఓ యాప్ తదితర విషయాలపై బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్- కలెక్టర్, ఇ ఆర్ ఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) అమిత్ నారాయణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము ఎన్నికల సంఘ నియమావళినిఅనుసరించి జులై,01-2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అందుకే జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి బి ఎల్ ఓ లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుం దన్నారు.ప్రతి బి ఎల్ ఓ వారి ప్రాంతంలో ఉన్న అన్ని



విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని, పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శర్మ,ఎన్నికల నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్,జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, పోలెబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, గోవర్ధన్ రెడ్డి ,సైదిరెడ్డి, ఉస్మాన్ తాహాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ, రామకృష్ణ, రవీందర్ రెడ్డి సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేని పాఠశాలల నిర్వహణను ఉపేక్షించం

**వి కె కోగంటి ఇంటర్నేషనల్ స్కూల్ ను సీజ్ చేసిన ఎంఈఓ బాలు**

**మిర్యాలగూడ, జులై 08,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ పై శాఖా పరమైన కఠిన చర్యలు చేపడతామని ఉపేక్షించేది లేదన్నారు మండల విద్యాధికారి రావూరి బాలు నాయక్. మంగళవారం పట్టణంలోని రెడ్డి కాలనీలో నిర్వహిస్తున్న వీకే కోగంటి ఇంటర్నేషనల్ స్కూల్ ను సీజ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠశాలను పరిశీలించి అన్ని అనుమతులు తీసుకోవాలని సూచించామని, కాగా స్కూల్ యాజమాన్యం కొంత సమయం ఇవ్వాలంటూ కోరడంతో ఇచ్చమన్నారు. కానీ గడువు దాటిపోయిన ప్రభుత్వ అనుమతులు తీసుకోవడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇదే విషయంపై విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేయడంతో పాఠశాలకు వెళ్లి తనిఖీలు నిర్వహించి అనుమతులు లేకపోవడంతో



పాఠశాలను సీజ్ చేశామని తెలిపారు. వారి వెంట విద్యార్థి సంఘం నాయకులు జగన్ నాయక్, తిరుమలగిరి అశోక్, తాళ్లపల్లి సురేష్, సైదులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీకే ఎరువులు అమ్మాలి
# అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు

**ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్**



**మిర్యాలగూడ, జూలై 08,(ప్రజాజ్యోతి):** కాంప్లెక్ ఎరువు, యూరియాలను ఎమ్మార్పీ ధరకేఅమ్మాలని, అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటా మని, లైసెన్స్ రద్దు చేస్తా మని జిల్లా వ్యవసాయా ధికారి పి.శ్రవణ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఆయన పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణా లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలిం చారు. ఎమ్మార్పీ ధరలకే యూరియాను విక్రయిం చాలని, అధికంగా అమ్మితే లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. రవాణా చార్జీల బారం పడుతుం దని యూరియా విక్రయిం చకుండా ఉండకూడదని, నిబంధనల ప్రకారం అమ్మకాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా, డీఏపీలను రైతులు ఎక్కువగా వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్లో 70 వేల మెట్రిక్ టన్నులయూరియా అవసరముండగా ఇప్పటి వరకు 8,000 మెట్రిక్ టన్నుల యూరియా రైతులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. మంగళవారం నాటికి 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘాలు, డీలర్ల, ఎన్డిసిఎంఎస్ వద్ద అందుబాటులో ఉందని, పదివేల వరకు మార్క్ ఫెడ్ గోదాంలో నిల్వ ఉందని చెప్పారు. వెయ్యి టన్నుల యూరియా కంపెనీల వద్ద నిల్వ చేసుకున్నారని, ప్రతిరోజు మానిటరింగ్ చేస్తున్నామని జిల్లాలో యూరియా కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఏడీఏ డి.సైదానాయక్, ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జవహర్‌బాబు ఉన్నారు.

## టిబి వ్యాధి పై అవగాహన సదస్సు



**చిట్యాల జూలై 08(ప్రజా జ్యోతి)బీ** టీబి ముక్తభారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు చిట్యాల పట్టణంలో శ్రీ శక్తి భవనం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా సామూహిక ప్రసార సాధన అధికారి తిరుపతయ్య పాల్గొని మాట్లాడుతూ టీబి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి గ్రామాలలో, పట్టణాలలోని ఆశా,ఆరోగ్య వైద్యాధికారి దృష్టికి తీసుకు వచ్చినట్లయితే లక్షణాలున్న ఉంటే వారి కళ్ళముందే రక్త పరీక్షలు నిర్వహించి టీవీ నిర్ధారణ ఐతే వెంటనే వైద్యం చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే సీజనల్ వ్యాధులు,కీటక జనిత వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి ముఖ్యంగా దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటిస్తే మలేరియా, డెంగ్యూ చికెన్ గున్యా ఫైల్ ఏరియా ఇలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నర్సింగరావు సూపర్వైజర్స్ జోషి,కమల కుమారి, వెంకటరమణమ్మ, ఆరోగ్య కార్యకర్తలు స్వరాజ్యం, ధనలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో సివిల్ సప్లై కార్మిక సంఘాల సమావేశం

**సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్**




**ఆలేరు, జులై (ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆలేరు సిపిఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం సివిల్ సప్లై కార్మిక సంఘాల సమావేశం జిల్లా అధ్యక్షులు పల్లె శీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 9న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. నరేంద్ర మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్‌ల రూపంలో కార్మికులపై నల్ల చట్టాలు ప్రవేశపెట్టి ప్రైవేటీకరణ, సరళీకరణ పేరుతో కార్మిక లోకాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందన్నారు. అధిక ధరలు, నిత్యవసర ధరల పెరుగుదల, వ్యవసాయ కూలీలకు నష్టాన్ని కలిగించే విధానాలు, పార్లమెంటులో ప్రవేశపెట్టిన చట్టాలపై సీపీఐ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఈ సమావేశంలో వర్మ, ఉప్పలయ్య, బంద్రు సంపత్, కొరుటూరు శీను, బొడ్డు ఆంజనేయులు, పల్లె వెంకటేష్, కడిగే చంద్రయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకి ముమ్మర ఏర్పాట్లు



సభా స్థలిని పరిశీలించిన... ఎమ్మెల్యే మందుల సామెల్,జిల్లా కలెక్టర్, ఎస్పీ



**తుంగతుర్తి,(ప్రజా జ్యోతి), జులై 8, (ప్రజా జ్యోతి):** తిరుమలగిరి పట్టణంలో జూలై 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి పట్టణంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్, జిల్లా ఎస్పి నరసింహా తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సభా జరిగే ప్రాంగణం పరిశీలిస్తూ హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు అప్రోచ్ రోడ్డును వేయాలని, డబుల్ బారికేడ్లు నిర్మించాలని తెలిపారు.విఐపి, అధికారుల పార్కింగ్ లను పరిశీలించారు. హెలిప్యాడ్ ను, అప్రోచ్ రోడ్లు వెడల్పుగా చేయాలని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో రానున్న దృష్ట్యా ట్రాఫిక్ సమస్య లేకుండా పలు చోట్ల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.పార్కింగ్ స్థలాలకి వెళ్లే రోడ్లలో గుంటలు పూడ్చి, చదును చేయాలని, దారి పొడువునా ఏమైనా చెట్ల కొమ్మలు అడ్డు వస్తే తొలగించాలని, పార్కింగ్ లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి పార్కింగ్ లో రెండు దారులు లోపలకు, బయటకు వెళ్ళేల తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... హెలిప్యాడ్, పార్కింగ్, వి ఐ పిలకు ప్రోటోకాల్, సభవేదిక వద్ద అర్డీఓ ఇంచార్జిలను నియమించాలని విధులు కేటాయించామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బారికెట్స్ ఆర్ అండ్ బి అధికారులు పకడ్బందీగా వేయాలన్నారు.ప్రజల కోసం చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలని ప్రతి సెక్టార్ కి ఒక అధికారిని ఇంచార్జి గా ఉంచాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో సభకు వచ్చిన ప్రజలకి త్రాగునీరు, మజ్జిగ అందజేయాలని తెలిపారు.అధికారులు ఐడి కార్డులు తహసీల్దార్ చూడాలన్నారు. . సమాచార శాఖ ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో రైతు కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, అర్డీఓ వేణుమాధవ్, డీ ఎఫ్ ఓ సతీష్ కుమార్, డిఆర్డీఓ వివి అప్పారావు, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ చంద్రశేఖర్, డిపిఓ యాదగిరి, డీఎండబ్ల్యూఓ జగదీష్ రెడ్డి, డిటిడిఓ శంకర్, ఫైర్ ఆఫీసర్ క్రిష్ణా రేడ్డి,, తహసీల్దార్ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మున్వర్, అధికారులు, పోలిసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




నల్గొండ జులై 08(ప్రజాజ్యోతి ప్రతినిధి): రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పిస్తుండడం పట్ల నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవానిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. అంతేకాక రోగులకు వారి సహాయకులకు, బంధువులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తుండడం పట్ల కూడా ఆమె అభినందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, రోగులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవాని తో ఆమె మాట్లాడి గత నెల ఎన్ని కాన్పులు చేశారని అడగగా....? రెండు కాన్పులు చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాక మంగళవారం డాక్టర్ భవాని రోగులకు ఆరోగ్య విద్య పై అవగాహన కల్పిస్తుండగా, రోగులతో పాటు, వారి భర్త లు,బంధువులు కూడా ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావడం పట్ల డాక్టర్ భవాని ని కలెక్టర్ అభినందించారు. ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయించి మొక్కలు నాటేందుకు డాక్టర్ చర్యలు తీసుకుంటుండడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇలాగే విధులు నిర్వహించాలని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కేజీబీవీని సందర్శించి కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం, తదితర సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. కాగా టాయిలెట్ సమస్యను, ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిపై నివేదిక పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస శర్మను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తులన్నింటిని ఆగస్ 14 లోగా పరిష్కరించాలని తహసిల్దార్ జి. దేవసింగ్ ను ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, ఎం పి ఓ ఝాన్సీ, ఆర్ఐ విజయ, తదితరులు పాల్గొన్నారు.

## రాం నరసింహారెడ్డి కి నివాళులర్పించిన లయన్స్ క్లబ్ సభ్యులు



**చిట్యాల జూలై 08(ప్రజా జ్యోతి):** చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన చిట్యాల లయన్స్ క్లబ్ చాటర్ మెంబర్ కర్నాటి రాం నర్సింహారెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించారు. మంగళవారం నాడు ఆయన సంతాప కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి కులమాలలు వేసి నివాళులర్పించిన చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జనగాం రవీందర్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్నాటి ఉప్పల్ రెడ్డి, చిట్యాల లయన్స్ క్లబ్ మెంబర్స్ రేగుల గద్ద నరసింహ గౌడ్, కొల్లోజు శ్రీకాంత్, నర్రా మోహన్ రెడ్డి, పొన్నం లక్ష్మయ్య, భాస్కర్ గౌడ్, రంగ వెంకన్న, కోనేటి ఎల్లయ్య, కంభంపాటి సతీష్, ఏర్పుల పరమేష్, అవినేని రమణయ్య, సైదులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు అధికారులు సమయంతో పని చేయాలి.



**నాగారం జులై 08 ప్రజా జ్యోతి.** ఈనెల 14న తిరుమలగిరిలో జరిగే సీఎం కార్యక్రమాన్ని మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని తాసిల్దార్ హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో కే మారయ్య అన్నారు. మంగళవారం నాగారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, డాక్టర్ నాగరాజు, ఏపీఓ రవి, ఏపీఎం శోభారాణి, పిఆర్ఏఈ కుమారస్వామి, ఐబి ఏ ఈ లు శ్రీకాంత్, హారిక, హౌసింగ్ ఏ ఈ మౌనిక తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**హాలియా,జూలై8(ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 76వ జన్మదిన వేడుకలు హాలియా పట్టణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. పలువురు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సంక్షేమం అంటే మొదట గుర్తుకు వచ్చేది వైయస్సార్ గుర్తు చేశారు.ఆరోగ్యశ్రీ తో పాటు పేదరిక నిర్మూలనకు కృషి చేసి ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడిగా నిలిచాడని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌర్ల ఈదయ్య, ఐఎన్ టి యూసి అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్, యువజన కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి సైదులు మాదిగ, సంద్ర వెంకటయ్య, మేకల నాగిరెడ్డి, వద్దిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు సాధించేవరకు పోరాటం ఆగదు



పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళ తప్ప

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్



**భువనగిరి,జులై 8(ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని సర్వే నెంబర్ 700లో 25 సంవత్సరంలో నిరుపేద లందరికీ,125 మందిని ఎంపిక చేసి వాళ్ళందరికీ పట్టా సర్టిఫికెట్ ఇచ్చారు.ఇప్పటికే 20 సంవత్సరాలు అయింది అనేక సందర్భాల్లో పేదలు ఆందోళనలు, పోరాటం చేసినారు.ఆ భూమిని చదును చేస్తాం అని చెప్పారు కానీ ఇంతవరకు స్థలాలు ఇవ్వలేదు అందుకే సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో,అందరు కూడా పేదలందరు కూడా పట్టా సర్టిఫికెట్లు ఉన్నవాళ్లు గుడిసెలు వేసుకున్నారా, అలాగే పేదవాళ్లు ఇంటి జాగా లేనివారు,వాళ్ళందరూ కూడా వచ్చి ఇక్కడ గుడిసెలు వేసుకున్నారు అయితే ఈ సందర్భంగా తాసిల్దార్ వచ్చారు పోలీసు యంత్రాంగం వచ్చింది. స్థలాలు సాధించేంత వరకు మేము గుడిసెలోనే ఉంటా మని చెప్పారు. సాయంత్రం ఐదు గంటలకు చర్చలకు రండి అని చెప్పడం జరిగింది,ఇంట్లో ఇళ్ల స్థలాలు పేదల యొక్క హక్కు కుటుంబ అవసరాలు పెరుగుతున్నాయి పేదల కుటుంబాలు 20 సంవత్సరాలకు పట్టా సర్టిఫికెట్ ఇస్తే ఇప్పటివరకు ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు ముగ్గురు కిరాయి ఉన్నటువంటి పరిస్థితులు చాలామంది ఆవేదన ఉంది. మా కుటుంబంలో చనిపోయిన కూడా కిరాయి ఇళ్లల్లో ఉంచట్లేదు అని అన్నారు. చాలా తీవ్రమైన ఆవేదనకు గురవుతున్నారు. అందుకే స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ విషయంలో చొరవ తీసుకుని ఇంటి స్థలాలు ఇప్పించాలి,ఇక్కడ పేదలందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా ఎమ్మెల్యే,తగిన ప్రయత్నం చేయాలి అలాగే జిల్లా కలెక్టర్ కూడా ఈ స్థలాన్ని సందర్శించాలనివిజ్ఞప్తి చేశారు. న్యాయ మైనటువంటి విష యంలో మీరందరూ,కూడా ప్రభుత్వ సహకరించాలి లేదనుకుంటే సిపిఎం పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కల్లూరి నాగమణి,నాయకులు బర్ల వెంకటేష్ వల్దాసు అంజయ్య, కొత్త లక్ష్మయ్య, కొత్త లలిత, దొడ్డి శంకర్,కలమ్మ అరుణ వరలక్ష్మి మంజుల, లింగంను జాత, వడ్డెబోయిన వెంకటేష్ ఈర్ల రాహుల్ కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల కాలం... అప్రమత్తం గా ఉండాలి

ప్రజలు ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలి

మురుగునీరు నిలువ లేకుండా సిబ్బంది పర్యవేక్షించాలి

మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్



**మిర్యాలగూడ, జూలై 08,(ప్రజాజ్యోతి):** వర్షాకాలం సందర్భంగా అంటు వ్యాధులు ప్రబలకుండా,పట్టణ పరిశుభ్రత కు పారిశుద్ధ్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానిక మునిసిపల్ మీటింగ్ హాలులో పారిశుద్ధ్య, వాటర్ వర్క్, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. పరిసరాల్లో మురుగు నీటి నిల్వలు ఉంటే దోమలు పెరిగే అవకాశాలు ఉన్నాయని, డెంగ్యూ, మలేరియా జ్వరాలు వ్యాపించే ఆయన కోరారు.వర్షాకాలం అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలుంటాయని అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లను స్థానిక డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి కోరారు. ఎవరైనా జ్వరాల బారిన పడితే తమకుగానీ, మునిసిపల్ అధికారులకు తెలపాలని కోరారు. సమావేశంలో డిఇఇ బి.వెంకన్న, అర్బన్ పిహెచ్సి డాక్టర్లు నిపుణ్, జానకిరాములు, మేనేజర్ రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత తదితరులున్నారు.

# దేశవ్యాప్త గ్రామీణ సార్వత్రిక సమ్మెని చేయండి

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

బెల్లంకొండ సత్యనారాయణ ...



**నడిగూడెం, జూలై 8 ,ప్రజా జ్యోతి:** రేపు జూలై 9న జరుగుదేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని నడిగూడెం మండల కేంద్రం లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీఉదయం 9 గంటలకు బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభం అవుతుంది అని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్ని బిజెపి మినహా అన్ని పార్టీలు పాల్గొనాలని ప్రజా సంఘాలు కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు, గ్రామపంచాయతీ వర్కర్లు , తాపీ వర్కర్స్ యూనియన్, ఆశాలు, అంగన్వాడి యూనియన్, మధ్యాహ్న భోజన కార్మికులు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, గీత కార్మిక సంఘం, విద్యార్థి, నిరుద్యోగ యువజన సంఘాలు, సేవాలాల్ నాయకులు, ఎమ్మార్పీఎస్, వికలాంగుల సంఘం, యాదవ సంఘాలు, రజక సంఘం, అన్ని పార్టీల నాయకులు ఈ సమ్మెను జయప్రదం చేయాలని బెల్లంకొండ సత్యనారాయణ పిలుపు ఇచ్చారు.

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా కీ శే,డా,వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి




**భువనగిరి, జులై 8(ప్రజాజ్యోతి)** భువనగిరి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మాజీ ఉమ్మడి రాష్ట్ర,ముఖ్యమంత్రి దివంగత ప్రజా, నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి,ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ పిసిసి మెంబర్ తంగళ్లపల్లి రవి కుమార్, మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి ఎన్నో సేవలు చేశారని నిరుపేదలకు,రైతులకు అండదండగా ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలను అందించాలని,ఆరోగ్యశ్రీ గాని ఫీజు రీయంబర్స్మెంట్ గాని విద్యార్థులకు స్కాలర్షిప్ లు మహిళలకు,పావలాకు వడ్డీ రుణాలు,108 అంబులెన్స్ 104,ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే గొప్ప నాయకుడిగా పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ మర్చిపోదని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ బర్రె జహంగీర్ కుక్క ఎండి మజహర్ ఈ రపాక నరసింహ, ఎండి సలావుద్దీన్ గుర్రాల, శ్రీనివాస్ ఎండి లైక్ అహ్మద్ కైరం కొండ వెంకటేష్ గ్యాస్ చిన్న ఎండి జలీల్ ఉపేందర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

జూలై 10 కేబినెట్ సమావేశంలో తక్షణమే నిర్ణయం తీసుకోవాలి

అఖిలపక్ష కమిటీ కన్వీనర్

పసుపునూరు వీరేశం



**ఆలేరు, జూలై 8 (ప్రజా జ్యోతి):** నాయకుల హామీలను అమలు చేయాలన్న ప్రజా డిమాండుతో ఆలేరు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా అధికారికంగా ప్రకటించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో వెనుకబడిన ఆలేరు ప్రాంత అభివృద్ధికి ఇది తక్షణ అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరు వీరేశం మాట్లాడుతూ జూలై 10న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశంపై తక్షణ అధికార ప్రకటన చేయాలి. ఇది ఆలేరు ప్రజల గళాన్ని ప్రతిబింబించే సీమాంతర ఉద్యమంగా మారుతుంది అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆలేరు ప్రజలకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ, ఇప్పుడు ఆ హామీ అమలుకు సరైన సమయమిదని, ఆలేరు అభివృద్ధికి ఇది ఒక వాటర్‌షెడ్ మూమెంట్ అవుతుందని వ్యాఖ్యానించారు. డివిజన్ ఏర్పాటుపై ప్రకటన రాకపోతే తిరిగి ప్రజల సంఘీభావంతో ఉద్యమాలు మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలు, సంఘాలు ఈ డిమాండ్‌కు సంఘీభావం ప్రకటించాయని తెలిపారు.

# ఆలేరు జడ్పీ హైస్కూల్‌లో ఉచిత యోగా ధ్యాన శిక్షణ

యువకులకు యోగ ఇస్తున్న మాజీ సైనికుడు దామోదర్ రాజు



**ఆలేరు, జూలై 8(ప్రజా జ్యోతి):** యోగ, ధ్యానం ద్వారా ప్రతి ఒక్కరికి సంపూర్ణమైన ఆరోగ్యం చేకూరుతుందని మాజీ సైనికుడు దామోదర్ రాజు తెలిపారు. మంగళవారం ఆలేరు జడ్పీ హైస్కూల్ గ్రౌండ్స్‌లో ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఉచిత యోగా ధ్యాన శిక్షణ ద్వారా ఆయన యువతీ యువకులకు యోగా లో శిక్షణ ఇస్తూ ధ్యానం ద్వారా వారికి మానసిక ప్రస్తుత కనిపిస్తున్నాడు. ఈ శిక్షణను ఆరోగ్యపరంగా ప్రజలు సుస్థితిలో ఉండాలన్న మంచి ఆశయంతో ఎలాంటి రుసుము లేకుండా ఆయన ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో వాకర్లు ఈ శిక్షణకు హాజరవుతూ, యోగా, ధ్యానం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకుంటున్నారు. ధ్యానం ప్రాధాన్యత, దాని వల్ల కలిగే లాభాలు తదితర అంశాలను దామోదర్ రాజు వివరించడంతో వాకర్లు ఆయన శిక్షణకు మన్ననలు తెలియజేశారు. దేశ సేవ అనంతరం సమాజానికి సేవ చేయాలన్న సంకల్పంతో దామోదర్ రాజు చేపట్టిన ఈ కార్యక్రమం ఆలేరు పట్టణ ప్రజల్లో ప్రశంసలు పొందుతోంది. యువతీ యువకులు, వయోజనులు ఈ శిక్షణలో భాగస్వామ్యం కావాలని పలువురు పిలుపునిచ్చారు. ఉచితంగా అందుతున్న ఈ యోగా శిక్షణను సాధికారంగా ఉపయోగించుకోవాలని వాకర్లు సూచించారు.

# రాచకొండ లోని 273 సర్వే నెంబర్ లో రైతులకు పట్టాలు ఇవ్వాలి

సాగు చేస్తున్న రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలి
సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములకు పట్టాలు ఇస్తామన్నాడు
అధికారులు రైతులకు పాసుబుక్కులు ఇవ్వాలి
చౌటుప్పల్ ఆర్ డి ఓ కు వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నేత మాధగోని జంగయ్య గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 08, (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టలలోని సర్వేనెంబర్ 273 లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు, రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోని పటేల్ చెరువు తండా కు చెందిన గిరిజనులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, మెగావత్ లక్ష్మణ్ నాయక్ లు చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డిని కోరారు. రెండు జిల్లాల పరిధిలో ఉన్న రాచకొండ గుట్టల్లో వందలాది మంది రైతులు 273 సర్వే నెంబర్ ప్రభుత్వ భూములలో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చి రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వకుండా నష్టం చేసిందని అన్నారు. భూ భారతిలో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇచ్చి రైతు బంధు వచ్చేలా చేయాలన్నారు. రెవెన్యూ అధికారుల పనితీరు వల్లనే అధికార కాంగ్రెస్ పార్టీ బదనాం అవుతుందని వివరించారు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్, రైతులు మెగావత్ రవి మేఘవత్ జాల నాయక్, మెగావత్ నరేందర్ నాయక్, మెగావత్ నాయక్, మోతిరామ్ నాయక్ తదితర గిరిజనులు పాల్గొన్నారు.

# విద్యార్థి శక్తే దేశ భవిష్యత్‌కి బాసట

విద్యార్థుల నిర్దేశించి మాట్లాడుతున్న చిరిగే శ్రీనివాస్



**ఆలేరు, జూలై 9 (ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆలేరు శాఖ ఆధ్వర్యంలో 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం, ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఎస్.ఆర్, వీ.ఆర్ జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు చెరిగే శ్రీనివాస్, మైదం భాస్కర్, పేరవు కోసం నిరంతరం జాతీయవాదం బాటలో ముందుకెళ్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ. 1949లో ఢిల్లీ యూనివర్సిటీలో నలుగురు విద్యార్థులు మరియు ఒక ప్రొఫెసర్‌తో ప్రారంభమైన ఈ ఉద్యమం, ఈ రోజు 56 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఎదిగింది అని గుర్తు చేశారు. విద్యా రంగ సమస్యలపై దేశవ్యాప్తంగా పోరాటాలు, జాతీయ జెండా పరిరక్షణలో ప్రాణత్యాగాలు, తెలంగాణ ఉద్యమంలో 'నా రక్తం నా తెలంగాణ' నినాదంతో 20,000 రక్త యూనిట్ల దానం, తెలంగాణ రణభేరి ఉద్యమం ద్వారా విద్యార్థులను ఏకం చేయడం వంటి ఎన్నో చారిత్రక ఘట్టాలను ప్రస్తావించారు. వివేకానందుని మాట,ఏబీవీపీ బాట. విద్యార్థులు సత్ప్రవర్తనతో దేశభక్తి వైపు సాగాలన్నదే సంస్థ ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు. చివరిగా విద్యార్థులందరికీ 77వ జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నగర కార్యదర్శి కటకమోజు దీపక్ చారి, యాదాద్రి భువనగిరి జిల్లా ఫార్మా విజన్ కన్వీనర్ బల్ల హరీష్, నగర వాయిస్ ప్రెజెంట్స్ ఒర్సు శ్రావణ్, యుగేందర్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి



**చిట్యాల జూలై 08(ప్రజా జ్యోతి)**డీ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా చిట్యాల కనకదుర్గ ఆలయం సెంటర్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు జడల చిన్నమల్ల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాసు పాల్గొని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎద్దులపురి కృష్ణ, బట్టు ఐలేష్, కోనేటి కృష్ణ,బెల్లి సత్తయ్య,ఎస్కే ఇబ్రహీం,చెరుకుపల్లి శ్రీశైలం, ఇమ్మడి వెంకన్న సాగర్ల గోవర్ధన్ జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో నేడు , రేపు కరెంట్ కట్.



**నడిగూడెం, జూలై 8,ప్రజా జ్యోతి:** నడిగూడెం సబ్ స్టేషన్ టౌన్ ఫీడర్ పరిధిలో 11 కెవి లైన్ కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించుట కార్యక్రమంలో భాగంగా 8,9 తేదీలలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నడిగూడెంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారి కే సైదయ్య ఆదివారం తెలిపారు. వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి.



**మునగాల జులై 7 (ప్రజా జ్యోతి):-** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ ఎడుగూరి సందింటి రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలను మునగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము ఈదారావ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 సంవత్సరాలకే టీపీసీసీ ప్రెసిడెంట్ , పోటీ చేసిన ఏ ఎన్నికల్లో ఓడిపోలేదని ఆరుసార్లు ఎమ్మెల్యే, నాలుగు సార్లు ఎంపీ ,మూడుసార్లు మంత్రి ,రెండుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి రాజశేఖరుడని,ప్రజలందరికీ వైద్యం అందాలని ఆరోగ్యశ్రీ స్థాపించిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి అని, ప్రారంభించిన మహాత్ముడు రాజశేఖర్ రెడ్డి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాయల నాగరాజు, మండవ శ్రీను పసుపులేటి గోపి ,గుండు నాగేశ్వరరావు , అక్కినపల్లి రవి ,నాగరాజు,గంధం సైదులు, భీమ్వంగు శంకర్ , శెట్టి గిరి, చక్క కిషోర్ ,కాసర్ల వెంకట్ ,మండవ శ్రీను (గాలి మిషన్), మైనార్టీ నాయకులు ఎండి రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా దూసుకెళ్తున్న రేవంత్ సర్కార్

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

**రైతులకు ఉచితంగా కంది విత్తనాల పంపిణీ**

**మిర్యాలగూడ, జులై 08,(ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి సర్కార్ దూసుకుపోతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రెండు లక్షల ఏకకాలం రుణమాఫీ, ఖరీఫ్ సీజన్ కు ముందే రైతుబంధు, అందించిన ఘనత రేవంత్ సర్కార్ దే అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ని మాడుగుల పల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల రైతులకు ఎల్ఆర్జి 52, పి ఆర్ జి 176, పి ఆర్ జి ఎల్ ఆర్ 105 రకాలకు చెందిన కంది విత్తనాల చిరు సంచులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్




నాయక్, మిర్యాలగూడ ఇన్చార్జి ఏ డి ఏ ధీరవత్ సైదా నాయక్, మాడుగుల పల్లి ఏవో శివరాం, దామరచర్ల ఏవో రుష్యేంద్రమణి, అడవిదేవులపల్లి ఏవో సరిత, ఏఈఓ సైదులు,పార్వతి, ప్రియాంక,నరేష్,లావణ్య రమేష్ రెడ్డి, అఫ్రీన్ రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో స్కాంను నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి**



మండలంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో కాంగ్రెస్ నాయకులు చేతివాటం ప్రదర్శించారని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం నాడు స్థానిక రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గంలో, మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని మతిభ్రమించి ఆరోపణలు చేస్తున్నారని మీరు వస్తే 18 నెలల నుండి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు కళ్లకు కట్టినట్టు చూపిస్తామని తెలిపారు. మండలంలో 684 ఇండ్లు మంజూరయ్యాయని రేపు కొన్ని గ్రామాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తారని తెలిపారు. ఉత్తటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని రామన్నపేటలో 8 ఇండ్లు నిర్మాణానికి తుది దశలో ఉన్నాయని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి రామన్నపేటలో నిరుపేద ఇంట్లో సన్న బియ్యంతో అన్నం తిని వారికి ఇల్లు మంజూరు చేశారని ఆ ఇల్లు నిర్మాణ దశలో ఉన్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పేదలలో నిరుపేదలకు మొదటి దశలో మంజూరయ్యాయని రెండవ దశలో మిగతా వారికి మంజూరు అవుతాయని ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలను దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారని తుంగతుర్తి నియోజకవర్గం నుండి పైలట్ ప్రాజెక్టుగా కొత్త రేషన్ కార్డులు త్వరలోనే అందజేస్తారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం,రైతు రుణమాఫీ, 200 యూనిట్ కరెంటు ఉచితం, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రజల నుంచి వచ్చే ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపిస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాయ మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని లేకుంటే ప్రజలలో ఆదరణ కోల్పోయి కనుమరుగైతారని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రజలు ఆనందంగా ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే గెలుపు అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ, గురుజాల అంజిరెడ్డి,గోదాసు పృథ్వీరాజ్,వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేష్, బొడ్డుపల్లి లింగయ్య, కోట సుధాకర్,కూనూరు కృష్ణ,ఎర్ర శేఖర్ గౌడ్,సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్,కొమ్ము శేఖర్, మేడి శంకర్, గురుకు శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్, వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి**



**మునగాల జులై 8 (ప్రజా జ్యోతి):-** పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై అనుచిత వాక్యాలు మానుకోవాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హెచ్చరించారు. రాష్ట్రంలో, జరుగుతున్నటువంటి ప్రజాపాలనను చూసి వార్వలేక, బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఉత్తమ్ దంపతుల మీద తప్పుడు వ్యాఖ్యలు చేస్తే, చూస్తూ ఊరుకోము, అని మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. కోదాడ ప్రజలు గత ఎన్నికల్లో ఎలాంటి తీర్పుని ఇచ్చారో స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే విధమైన తీర్పుని ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారని, వారు అన్నారు. ఉత్తమ్ దంపతుల మీద ఆరోపణలు చేస్తే సహించేది లేదని మండి పడ్డారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు




**వలిగొండ జులై 08(ప్రజాజ్యోతి న్యూస్)** మండలకేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భముగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజలకు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, ఉలిపే మల్లేశం, కంకల కిష్టయ్య, చిలుగురి సత్తిరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ, పులిపలుపుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్**

**కోరుట్ల :** పేదల పెన్నిధి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తరాలు మారిన ఆయన పాలనను ఎవరు మర్చిపోలేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పట్టణంలోని జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, రైతు రుణమాఫీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా విద్యుత్ రంగం రోడ్ల అభివృద్ధికి

# క్రీడలతో స్నేహభావాన్ని పెంపొందించుకోవచ్చు.

ఫోటో గ్రఫీ క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, జులై 08,(ప్రజాజ్యోతి):** క్రీడలు శారీరక మానసిక వికాసం తో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ అర్)అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక క్లియోస్పోర్ట్స్ మైదానంలో ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ డివిజన్ ఫోటో,వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఈ ఎమ్మెల్సీ శంకర్ నాయక్,డీఎస్పి రాజశేఖర్ రాజు లతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడల్లో క్రికెట్, క్యారం బోర్డ్,బ్యాడ్మింటన్,కబడ్డీ పోటీలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుండి ఫోటో, వీడియో గ్రాఫర్లు హాజరయ్యారు. ఈ క్రీడా పోటీలను ఫోటోగ్రఫీ పితామహుడు డాగురె చిత్రపటానికిపూలమాలవేసి, జండా ఊపి ప్రారంభించారు.ఈ వారు మాట్లాడుతూ అనునిత్యం వివాహాది శుభకార్యాలతో బిజీగా గడిపే ఫోటోగ్రాఫర్లు ఈ విధమైన స్నేహపూర్వక మైన క్రీడా పోటీలను ఫోటోగ్రాఫర్లు మానసిక ఉల్లాసానికి, ఉమ్మడి జిల్లా స్థాయిలో ఫోటోగ్రాఫర్ల మధ్య స్నేహభావం పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ క్రీడా పోటీలు స్నేహపూర్వక



వాతావరణం లో జరగాలని, బేషజాలకు తావు లేకుండా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ యూనియన్ రాష్ట్ర నాయకుడు మర్రి ఎలియాస్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు చక్రి, నల్గొండ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, పందిరి లక్ష్మణ్, నాగార్జున,సంఘీ వెంకన్న, కర్ర శ్రీనివాస్ రెడ్డి, అభినవ్, కొత్తపల్లి సైదులు, సిపాయి నాయక్, కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ

పేద ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్

నాంపల్లి పీహెచ్సీ డాక్టర్ భవాని సేవలను అభినందించిన కలెక్టర్

కేజీబీవీ విద్యార్థుల సమస్యలపై నివేదిక పంపించాలి

భూ భారతి దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలి

విద్యార్థులు శ్రద్ధతో చదవాలన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నాంపల్లి, జులై, 08 (ప్రజాజ్యోతి) :**మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పిస్తుండడం పట్ల వైద్యాధికారిని డాక్టర్ భవానిని కలెక్టర్ అభినందించారు. అంతేకాకుండా రోగులకు వారి సహాయకులకు, బంధువులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తుండడం పట్ల కూడా ఆమె అభినందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది మున్ముందు కూడా ఇలాగే మంచి వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యాధికారులు, రోగులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారిణి భవానితో కలెక్టర్ మాట్లాడారు. గత నెలలో ఎన్ని కాన్పులు చేశారని అడగగా...? రెండు కాన్పులు చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సేవలు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రి ఆవరణను శుభ్రం చేయించి మొక్కలు నాటేందుకు వైద్యులు చర్యలు తీసుకుంటుండడం పట్ల కలెక్టర్ భవాని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇలాగే విధులు నిర్వహించాలని చెప్పారు. అంతకుముందు కలెక్టర్ స్థానిక కేజీబీవీ పాఠశాలను సందర్శించి, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం తదితర సౌకర్యాలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు టాయిలెట్ సమస్యను, ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వాటిపై నివేదిక పంపించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ శర్మని ఆదేశించారు. అలాగే మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తులన్నింటిని ఆగస్టు 14 లోగా పరిష్కరించాలని తహశీల్దార్ దేవ సింగ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, నాంపల్లి ఎంపీడీఓ ఝాన్సీ, ఆర్ఐ విజయ, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## గంజాయి సేవించిన ,విక్రయించిన కఠిన చర్యల తప్పవు

-ఎస్సై బి ప్రవీణ్ కుమార్



**మునగాల జులై 8 (ప్రజా జ్యోతి):** ఎవరైనా గంజాయిని తాగినా, విక్రయించినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ. .గంజాయిని తాగి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడితే నేరాలు చేస్తారని వాటి నియంత్రణకు పోలీసులకు సహకరించాలన్నారు. గంజాయి మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.పాశ్చాత్య దేశాల సంస్కృతి మన దేశంలో విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వారి దురాలవాట్లను మనకు రుద్దే ప్రయ త్నం చేస్తున్నారని మంచిని తీసుకుని చెడును వదిలేయాలని సూచించారు. యువత చదువు, క్రీడలు తప్పా ఇంకో ఆలోచన దరికి చేర నీయొద్దన్నారు.పాశ్చాత్య దేశాల సంస్కృతి మన దేశంలో విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వారి దురాలవాట్లను మనకు రుద్దే ప్రయ త్నం చేస్తున్నారని మంచిని తీసుకుని చెడును వదిలేయాలని సూచించారు. యువత చదువు, క్రీడలు తప్పా ఇంకో ఆలోచన దరికి చేర నీయొద్దన్నారు.యువత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకుని కుటుంబాలకు శోకం మిగిల్చవద్దని సూచించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.

మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్



**మునగాల జులై 8 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం మాధవరం గ్రామంలో సోమవారం రాత్రి పీర్ల పండగ సందర్భంగా రెండు ముస్లిం వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. రెండు వర్గాలను చెందిన 11 మంది వ్యక్తులను మునగాల ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ ఒక సంవత్సర కాలం పాటు రెండు లక్షల కూచికత్తుతో మునగాల ఎమ్మార్వో, మెజిస్ట్రేట్ రామకృష్ణారెడ్డి ముందు ముందు బైండోవర్ చేశారు. వీరే కాదు ఎవరైనా గ్రామాలలో శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని మునగాల ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు.ద

## సార్వత్రిక సమ్మెకు తప్రా మద్దతు

తాప్రా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు



**ఆలేరు, జూలై 8 (ప్రజా జ్యోతి):** జూలై 9న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీ ఏ పి ఆర్ పి) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉద్యోగులు, కార్మికులకు నష్టంగా మారుతున్నాయని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి, లేబర్ కోడ్లు రద్దు చేయాలి, కనీస పెన్షన్ రూ.13,000 ఇవ్వాలి, జీఎస్టీ తొలగించాలి అనే డిమాండ్లను సమ్మెలో ప్రస్తావిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కదారు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు తెలిపారు.

# రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

జిల్లాలో యూరియాతో సహా అన్ని ఎరువులు సరిపోయినంతగా నిల్వలు ఉన్నాయి

ప్రైవేటు ఎరువుల డీలర్లు లేదా ఇతరులు ఎవరైనా ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలి

ప్రభుత్వం నిర్దేశించిన ఎం ఆర్ పి ధరలకు మించి ఎరువులను అమ్మినా, ఇతర ఎరువులతో లింకు పెట్టినా అలాంటి వారి పై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జూలై 08(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రభుత్వం నిర్దేశించిన ఎం ఆర్ పి ధరలకు మించి ఎరువులను అమ్మినా లేదా ఇతర ఎరువులతో లింకు పెట్టినా అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. జిల్లాలో యూరియాతో సహా అన్ని ఎరువులు సరిపోయినంతగా నిల్వలు ఉన్నాయని, అందువల్ల రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలోని అన్ని మండలాలలో తగినంతగా ఎరువుల నిలువలు ఉన్నాయని, ఈ నెలాఖరు వరకు ఎలాంటి ఎరువుల కొరతలేదని, జిల్లాలోని అన్ని మండలాలలో ప్రతిరోజు 9000 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఈ నెలాఖరు వరకు ఎలాంటి కొరతలేదని స్పష్టం చేశారు. అంతేకాక జూలై 15 నుండే ఆగస్టు నెలకు అవసరమైన బఫర్ ఎరువులను సిద్ధంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రైవేటు ఎరువుల డీలర్లు లేదా ఇతరులు ఎవరైనా ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని, యూరియా ఇతర ఎరువులు అమ్మేందుకు ఇతర ఎరువులతో ఎట్టి పరిస్థితులలో లింకు పెట్టవద్దని, ఎవరైనా అలా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాలలో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాల ను విడుదల చేశారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి పోకూడదు

న్యాయమూర్తి వి,మాధవి లత




**భువనగిరి,జులై 8(ప్రజాజ్యోతి)** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా, ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు వారి సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి,మాధవిలత గూడూరు లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో విద్యార్థిని,విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్య క్రమంలో న్యాయమూర్తి కళాశాల, విద్యార్థులకు ర్యాగింగ్ నిషేధ చట్టాలు,ఫోక్సో చట్టాలు,విద్యా హక్కు చట్టం,మాదకద్రవ్య నిషేధ చట్టము దాని వలన కలిగే దుష్ఫలితాలు,సైబర్ నేరాలు శిక్షలు,మరియు పర్యావరణ పరిరక్షణ చట్టం,న్యాయ సేవ అధికార సంస్థ చట్టం,న్యాయ సహాయము,కావాల్సిన అర్హతలు,టోల్ ఫ్రీ నెంబర్ 1098,15100 అంశాలపై అవగాహన కల్పించారు. బాల సంరక్షణ సమితి అధ్యక్షురాలు బండారు జయశ్రీ జువెనైల్ జస్టిస్ చట్టం,బాలల సంరక్షణకై సమితి అందిస్తున్న సేవలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,రామకృష్ణ రెడ్డి మరియు డైరెక్టర్ ఎస్. సుబ్రహ్మణ్యం,ఉపాధ్యా యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వితంతువులు,వికలాంగుల కోసం రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆగస్టు 15లోపు మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవకాశం

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

ఎంపిడిఓ లతో అత్యవసర సమావేశం



**మిర్యాలగూడ,జులై 08,(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని వితంతువులు, వికలాంగుల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుందని, ఇందిరమ్మ ఇల్లు రాని వితంతువులు వికలాంగులు ఆగస్టు 15 లో మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). పట్టణంలోని స్థానిక క్యాంప్ కార్యాల యంలో నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల ఎంపీడీవోలతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ ఎల్ 1,ఎల్ 2,ఎల్ 3 ఫేజ్ లలో దరఖాస్తు చేసుకొని లబ్ధిదారులుగా మంజూరు నోచుకోని వితంతువులు, వికలాంగులు తిరిగి ఆగస్టు 15 లోపు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఆన్లైన్లో మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. ఈ విషయాన్ని ఆయా మండలాల్లోని ప్రజలందరికి తెలిసేలా అవగాహన కలిగేలా మండలాధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని వితంతువులు, వికలాంగులు వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు శేషగిరి శర్మ,అలివేలు మంగ తాయారు, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అల్లీ జన్మదిన వేడుకలు



**కోదాడ టౌన్,జూలై 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అల్లీ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ వైఎస్సార్ జయంతి రోజున అల్లీ పుట్టిన రోజు రావడం అదృష్టం అన్నారు. వేడుకల్లో మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పార సీతయ్య, శ్రీనివాస్ నాయుడు, బాజాన్, ఖలీల్, వల్లపు నరసింహ, మహ్మద్ షఫీ, అహ్మద్, దాదావలి, జహీర్, సతీష్ పాల్గొన్నారు.

## సోమపంగు గోపిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.



**మునగాల జులై 8 ప్రజా జ్యోతి):-** మునగాల మండలం తాడువాయి గ్రామానికి చెందిన మునగాల మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోమపంగు గోపి కొద్ది కాలం క్రితం రోడ్డు ప్రమాదం జరగడంతో చికిత్స పొందుతున్న గోపిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన ఇంటిలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కలుకోవ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పనస శంకర్, కలకోవ మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గన్నా నరసింహారావు లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ని కలిసిన నూతన పాల సంఘం సభ్యులు



**వలిగొండ జులై08(ప్రజాజ్యోతి న్యూస్)** మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో ఇటీవల ఎన్నికైన పాలసంఘం నూతన కమిటీ చైర్మన్ మల్లం కిష్టయ్య ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చైర్మెన్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, కూచిమల్ల నాగేష్, కూచిమల్ల సుధాకర్,కలుకూరి రాములు, బూడిద పాపయ్య, నానమాల ఉప్పలయ్య, చెవ్వ వెంకటేశం, గట్టు పాపయ్య, మందుల కృష్ణ, మారబోయిన పరశురాములు, కడవేరి యాదగిరి, గుండు లక్ష్మమ్మ, బూడిద రామచందర్, బూడిద స్వామి, పిట్టల కుమార్, నాగిళ్ల యాదగిరి, మల్లం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మకు పోటెత్తిన వరద.. శ్రీశైలం 4గేట్లు ఎత్తివేత..

-నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1,44,146క్యూసెక్కుల నీరు రాక

**నిడమనూరు, జూలై 08 (ప్రజాజ్యోతి):**ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి మళ్లీ వరద పోటెత్తింది. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తి దిగువకు 2లక్షల13వేల 824 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. శ్రీశైలం స్పిల్ వే ద్వారా 2లక్షల13వేల 824 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.86 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 882.అడుగులు . శ్రీశైలం గరిష్ఠ నీటినిల్వ 215.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 268.825టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి 30.404, ఎడమ కేంద్రాల్లో 35.315,విద్యుత్ ఉత్పత్తి 65,719ముమ్మరంగా కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి చేసి 65,719 క్యూసెక్కుల నీటిని సాగర్ కి విడుదల చేస్తున్నారు.అదేవిధంగా శ్రీశైలం స్పిల్ వే ద్వారా 2లక్షల13వేల 824 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు




.కృష్ణమ్మ నాగార్జున సాగర్ వైపు పరవళ్లు తొక్కుతోంది .నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు .పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టిఎంసిలు.ప్రస్తుత నీటిమట్టం 531.90 అడుగులు.ప్రస్తుత నీటి నిల్వ 171.8788 టీఎంసీలు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,14,146 క్యూసెక్కులు ,అవుట్ ఫ్లో 4,590క్యూసెక్కులు టీఎంసీల నీరు నిల్వ ఉందని వెల్లడించారు.ఈ క్రమంలో సాగర్ పరివాహక ప్రాంత అధికారులు అప్రమత్తం చేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# కృష్ణమ్మకు పోటెత్తిన వరద.. శ్రీశైలం 4గేట్లు ఎత్తివేత..





-నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1,44,146క్యూసెక్కుల నీరు రాక

నిడమనూరు, జూలై 08 (ప్రజాజ్యోతి):ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదికి మళ్లీ వరద పోటెత్తింది. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.మంగళవారం కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం రైతులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం చంద్రబాబు, శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి నీటిని సాగర్ కు నీటిని విడుదల చేశారు. దీంతో కృష్ణమ్మ బిర బిరమంటూ పరవళ్లు తొక్కుతోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు 4 విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. శ్రీశైలం స్పిల్ వే ద్వారా 2లక్షల13వేల 824 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.86 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 882.అడుగులు . శ్రీశైలం గరిష్ఠ నీటినిల్వ 215.8 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 268.825టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు కుడి 30.404, ఎడమ కేంద్రాల్లో 35.315,విద్యుత్ ఉత్పత్తి 65,719ముమ్మరంగా కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి చేసి 65,719 క్యూసెక్కుల నీటిని సాగర్ కి విడుదల చేస్తున్నారు.అదేవిధంగా శ్రీశైలం స్పిల్ వే ద్వారా 2లక్షల13వేల 824 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు .కృష్ణమ్మ నాగార్జున సాగర్ వైపు పరవళ్లు తొక్కుతోంది .నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు .పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టిఎంసిలు.ప్రస్తుత నీటిమట్టం 531.90 అడుగులు.ప్రస్తుత నీటి నిల్వ 171.8788 టీఎంసీలు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,14,146 క్యూసెక్కులు ,అవుట్ ఫ్లో 4,590క్యూసెక్కులు టీఎంసీల నీరు నిల్వ ఉందని వెల్లడించారు.ఈ క్రమంలో సాగర్ పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# ఇద్దరమ్మ ఇండ్ల మంజూరి హామీ పరిశీలించండి

మంత్రి పొంగులేటి ని కలిసిన మాజీ జడ్పిటిసి బుజ్జి మోతిలాల్



**పాలక వీడు, జులై 8)ప్రజా జ్యోతి):** పాలకవీడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ విషయంలో ఇచ్చిన హామీని పరిశీలించాలని పాలక వీడు మాజీ జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ మంగళవారం రెవెన్యూ హౌసింగ్, పిఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి అభ్యర్థించారు. మార్చి 15, 2024 న హుజూర్ నగర్ నియోజకవర్గం లోని పాలకవీడు మండలం బెట్టే తండా లిఫ్ట్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధుల అభ్యర్థన మేరకు బెట్టే తండా గ్రామానికి 200, పాలకవీడు మండలానికి 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తానని ఇచ్చిన హామీని పరిశీలించి వెనుకబడిన, గిరిజన ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మంత్రి ఉత్తమ్ సిఫారసు చేసిన లేఖను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేసినట్లు తెలిపారు. స్పందించిన మంత్రి పొంగులేటి త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘనంగా76, జయంతి వేడుకలు



**మునుగోడు: జూలై,08, (ప్రజా జ్యోతి) న్యూస్...** మునుగోడు మండల కేంద్రంలోఅంబేద్కర్ చౌరస్తా దగ్గర ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మునుగోడు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కాగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు ఆరెళ్ళ సైదులు, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, లింగయ్య పందుల భాస్కర్, జంగిలి నాగరాజు, మాజీ సర్పంచ్ యాదయ్య, కోవా మల్లేష్, దుబ్బ రవి, విజయ్, మేకల రామస్వామి, తదితరులు పాల్గొన్నారు

## కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగ



**గరిడేపల్లి,జూలై 08(ప్రజా జ్యోతి):** కుల మతాలకు అతీతంగా మండల కేంద్రంలోని సర్వారం గ్రామంలో పీర్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మౌలాలి పీర్ల స్వామికి ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు మొహరం పండుగ వేడుకలను ఘనంగా ప్రత్యేక పాతహాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**నాంపల్లి, జులై , 08 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐకెపి సెంటర్ నిర్వహించిన మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గాలెంక ఇందిరకు, ఏపీఎం వినోద్ కుమార్ శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రమశిక్షణ అంకితభావంతో పనిచేయడం ద్వారా విజయాలు అందుతాయన్నారు. మహిళా శక్తి పాలసీ 2024 మహిళ సాధికారత సమగ్రదుపథం. కార్యక్రమాలు ముందుకు తీసుకపోతున్నట్టు తెలియజేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ సమాఖ్య అధ్యక్షులు, సీసీలు, వి బి కే లు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీసీ సత్యనారాయణ,సీసీ నాగమ్మ, సీసీ సత్యం,సీసీ సావిత్రి, సీసీ శ్రీశైలం పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి

:జిల్లా డిపిఎం రామలింగయ్య

నిడమనూరు?, జులై 8 (ప్రజాజ్యోతి):మహిళ సమాఖ్య సభ్యులందరూ గ్రామాలలో ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తోటి మహిళలకు వివరంగా వివరించి ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చూడాలని జిల్లా డిపిఎం రామ్ లింగయ్య ,శ్రీనిధి ఆర్ఎం శ్రీలేఖ అన్నారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా ఏడో తారీఖు నుంచి 18 తారీకు వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా జిల్లా డిపిఎం రామలింగయ్య ,శ్రీనిధి ఆర్ఎం శ్రీలేఖ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూమహిళ సమాఖ్య సభ్యులందరు ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను, విద్యా బోధన గురించి తల్లిదండ్రులకు వివరించి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చూడాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమాలైనా స్టిచ్చింగ్ ,సోలార్ పవర్ ప్లాంట్ లు ,గోడౌన్స్,




ఆర్టీసీ బస్సులు ,క్యాంటీన్లు ,వ్యాపారాలు పైన అవగాహన కల్పించారు. మహిళా సమాఖ్య సభ్యులు తమ పరిధిలో ఉన్న మహిళలకు ప్రభుత్వం మహిళల పై ప్రత్యేక చొరవ చూపుతుందని దానికి అనుగుణంగా ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు.కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షులు వివోఏలు, ఏపీఎం లక్ష్మీనారాయణ, సీసీలు బాలు ,యాదయ్య ,వెంకటమ్మ, హాజరైయ్యారు.

# మందు బాబులతో యాతనైతాందీ బెల్టు షాపులు తొలగించండి సారూ

ఎమ్మెల్యేకు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన మహిళలు

మిర్యాలగూడ,జూలై 08,(ప్రజాజ్యోతి): చీకటి పడితే చాలు బజారు లోకి అడుగు పెట్టాలంటే భయంగా ఉంది.... అర్ధరాత్రి మద్యం మత్తులో తలుపు డోర్లు బాతున్నారు... ఇళ్ళ ముందే మూత్ర విసర్జన చేస్తున్నారు.... రోజు రోజుకి మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలను భరించలేకపోతున్నాం.... బెల్ట్ షాపులను తొలగించండి సారు అంటూ.... మంగళవారం మిర్యాలగూడపట్టణంలోని 48వ వార్డు సీతారాంపురం కు చెందిన మహిళలు వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పందిరి అనిత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కు, ఎక్సైజ్ అధికారులకు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ వాడలో మందు బాబుల వల్ల ప్రజలు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆ వాడలో 3 బెల్టు షాపులు తొలగించాలని కోరారు. మద్యం మత్తులో తాగుబోతులు ఇళ్ల ముందే మూత్ర విసర్జన చేస్తున్నా రని ఆరోపించారు. మహిళ లతో అసభ్యంగా ప్రవర్తిస్తు న్నారని, దుర్భశలాడుతు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది అర్ధరాత్రి కొన్ని ఇళ్ల వద్దకు వచ్చి డోర్ కొట్టి



మరీ బెల్టు షాపులు ఎక్కడున్నాయని అడుగుతున్నారని తెలిపా రు. బెల్టు షాపులను వెంటనేతొలగించి భయాం దోళనకు గురవుతున్న మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. అదేవిధంగా ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జి.నాగమణి,ఎం.శోభారాణి, సయ్యద్ సైదా, బి. శ్యాంసుందర్, విజయ్ కుమార్, రేణుక, మంగమ్మ? సాదిక్ తదితరులున్నారు.

# యస్సీ బాలికల వసతి గృహం లో విద్యుత్ మరమ్మత్తులు చేయించిన బిజెపి అధ్యక్షులు పందుల సత్యం గౌడ్

చండూరు జులై 8 (ప్రజా జ్యోతి) చండూరు మున్సిపల్ కేంద్రం లో ఉన్న యస్సీ బాలికల వసతి గృహంలో సరిపడా లైట్లు లేక చీకటిగా ఉందనే విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ తన సొంత నిధులతో విద్యుత్ మరమ్మత్తులు చేయించి, వైరింగ్ మరియు లైట్లు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి పూట లైట్లు సరిగా లేని కారణంగా ఆడబిడ్డలు భయభ్రాంతులకు గురవుతుండటం, అసలే వర్షాకాలం కావడంతో విషపూరిత జీవులు సంచరించే సమయం కావడంతో




సమస్యను త్వరగా పరిష్కరించాలనే లక్ష్యంతో వెంటనే స్పందించి నా సొంత ఖర్చుతో లైట్లు వేయించానని ఆయన తెలిపారు. అదే విధంగా భవనం పై కప్పు పెచ్చులు ఊడిపడుతుందని, మౌళిక వసతులు సరిగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు, స్థానిక శాసనసభ్యులు స్పందించి భవనం మరమ్మత్తులు చేయించాలని విద్యార్థులు చదువుకునేందుకు, నిద్రించేందుకు వసతి గృహంలో త్వరితగతిన మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి



నాంపల్లి, జులై, 08 (ప్రజాజ్యోతి) :కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని జూలై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులతో కరపత్రాలు ఆవిష్కరించి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాలలో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని వాటిని మండలంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిలిందన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సామాజిక భద్రతా పథకాలుకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ చేసిన కార్మిక సంఘాలు రద్దు చేసేందుకు బలితెగించిందని విమర్శించారు. కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎదుల్ల ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు



నాంపల్లి, జులై , 08 (ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐకెపి సెంటర్ నిర్వహించిన మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గాలెంక ఇందిరకు, ఏపీఎం వినోద్ కుమార్ శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రమశిక్షణ అంకితభావంతో పనిచేయడం ద్వారా విజయాలు అందుతాయన్నారు. మహిళా శక్తి పాలసీ 2024 మహిళ సాధికారత సమగ్రదుపథం. కార్యక్రమాలు ముందుకు తీసుకపోతున్నట్లు తెలియజేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ సమాఖ్య అధ్యక్షులు, సీసీలు, వి బి కే లు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీసీ సత్యనారాయణ,సీసీ నాగమ్మ, సీసీ సత్యం,సీసీ సావిత్రి, సీసీ శ్రీశైలం పాల్గొన్నారు.

# అవినీతి పాలన మీది ప్రజా పాలన మాది



**కోదాడ రూరల్ జూలై 8 (ప్రజా జ్యోతి)** అక్రమ ఆపాలలో పొల్పడ్డది నువ్వు... అభివృద్ధి పొల్పడేది మేము మల్లయ్య యాదవ్ తీరు నీ తీరు మానుకో.. ...కోదాడ మండలం గుడిబండ గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమాటినాగిరెడ్డి .అవినీతి పాలన మీదని ప్రజా పాలన మాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమాటి నాగిరెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆయన నివాసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ప్రజలు నిన్ను 50వేల ఓట్లకు పైగా తేడాతో ఓడించినా సిగ్గు రాక మచ్చలేని ఉత్తమ్ పద్మావతి దంపతులపై విమర్శలు చేస్తున్నావ్, నువ్ నీ నాయకులు గంజాయి అక్రమ రవాణా చేసారని ఇసుక దందా బియ్యం దందా మట్టిదందా చేశావనే రాజకియంగా ప్రజలు నిన్ను బొందపెడితే దొంగే దొంగా దొంగా అన్నట్టుగా కొత్త రాగం ఎత్తుకున్నావ్ , నువ్ నీ సహచరులు ఆగిపోయి ప్రజలు నానా ఇబ్బందులు పడిన సంగతి ఎవరూ మర్చిపోలేదు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి ఎకరానికి ఇంత ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి నువ్ వసూళ్లు చేసిన మామూళ్ల సంగతి ప్రజలు మర్చిపోయారనుకుంటే అది నీ భ్రమే అవుతుంది, 30 సంవత్సరాల రాజకీయంలో అవినీతి మరక లేకుండా రెండు నియోజకవర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఉత్తమ్ పద్మావతి దంపతులపై నిందరోపణలు చేస్తే ప్రజలెవ్వరు నమ్మడానికి సిద్ధంగా లేరన్న విషయం గుర్తుంచుకుంటే మంచిది మల్లయ్య గారు, రాజకీయంగా సమాధి అయినా నిన్ను బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పదవి నుండి పీకేస్తారని సంకేతం రావడంతో నీ పదవిని కాపాడుకోవడానికి నీచపు ఆరోపణలు మొదలుపెట్టావ్ ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలోనే 1990 కోట్లకు పైగా నిధులు తెచ్చి శరవేగంగా కోదాడ నియోజకవర్గాన్ని అబివృద్ధి చేస్తుంటే ఓర్వలేని నువ్వు కళ్లులేని కబోదిలాగ మాట్లాడుతున్నావ్ నువ్ అబద్దాలను ఎంత అరచి గీ పెట్టినా నీకు రాజకీయ భవిష్యత్తు లేదు ఇకనైనా ఆత్మ విమర్శ మంచి మనిషిగా మారు మాజీ ఎం ఎల్ ఏ గా నైనా గుర్తిస్తారు.

# సార్వత్రిక సమ్మెకు సకల జనులు మద్దతు ఇవ్వండి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి

**హుజూర్ నగర్, జూలై 8 (ప్రజా జ్యోతి):** నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సకల జనులు మద్దతు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని బ్యాంకులలో సమ్మెకు సహకరించాలని ప్రచార నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 11 సంవత్సరాల కాలంలో అనేక మార్లు దేశవ్యాప్త సమ్మెలు జరిగాయన్నారు. కార్మిక, కర్షక అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. రైతాంగానికి సంబంధించి మూడు నల్ల చట్టాలు తెచ్చిందన్నారు. చివరికి రైతాంగ పోరాటంతో దిగొచ్చిన కేంద్రం చట్టాలు అమలు చేయమని చెప్పూనే, దొడ్డి దారిన అమలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. కార్మికుల హక్కులను కలరాస్తూ నాలుగు లేబర్ కోళ్లని తెచ్చి యాజమాన్యాలకు కార్మికులు ఊడిగం చేసే విధంగా చట్టాలు మార్చారన్నారు. కేంద్రం 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చారన్నారు. రాష్ట్రంలో కూడా 10 గంటలకు మార్చటం సరైనది కాదన్నారు. ఈజీవోను వెనక్కి తీసుకోవాలని కోరారు. సమ్మెల తోనైనా పాలకులకు కనువిప్పు కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలుదారుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వట్టెపు సైదులు, పట్టణ రైతు సంఘం అధ్యక్షుడు రేపాకుల మురళి, జి ఎం పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం వెంకటనారాయణ, ప్రజాసంఘాల నాయకులు రేపాకుల వీరస్వామి, పంగా వెంకటి తదితరులు ఉన్నారు.




# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

రాం నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ




**చిట్యాల జూలై 08(ప్రజా జ్యోతి)**బీ చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ చార్టర్ నెంబర్ కర్నాటి రాం నర్సింహారెడ్డి ఇటీవల కాలంలో మరణించగా ఆయన జ్ఞాపకార్థం చిట్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో లైయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు ఆట వస్తువులు అందజేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ ఆయన మరణం ఎంతో బాధాకరం చిన్న వయసులో చనిపోవడం కుటుంబానికి మిత్రులకు తీరనిలోటు అని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో ఉపయోగపడతాయని క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నరసింహ గౌడ్,కోశాధికారి కోల్లోజు శ్రీకాంత్, నర్రా మోహన్ రెడ్డి,పొన్నం లక్ష్మయ్య, కంభంపాటి సతీష్, అవినేని రమణయ్య,గంగాపురం భాస్కర్ గౌడ్,కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్,రంగ వెంకటేశ్వర్లు,దంతూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించిన ఉపాధ్యాయులు



**నిడమనూరు ,జూలై 08(ప్రజాజ్యోతి):**ఇంటర్మీడియట్ లో మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థుల తల్లిదండ్రులను నిడమనూరు మోడల్ స్కూల్ కళాశాలలో ఉపాధ్యాయులు సన్మానించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ బి నిర్మల మాట్లాడుతూ గత ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన భావన ఎంపిసి(465/470), మేఘన ఎంపిసి (439/470), లోకేష్ బ బైపిసి (402/440),పల్లవి ఎంఈసి (444/500),కావ్య సీఈస్ (405/500) లను తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి నిర్మల , ఉపాధ్యాయ ఉపాధ్యాయులుజి. శ్రీనివాస్ రెడ్డి, సైదులు నాగూర్ వళి, సలీం, ఏడుకొండలు, నరేష్, కలీల్, సంధ్యా, సైదానాయక్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, సర్వేష్, తదితరులు ,పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**భూదాన్ పోచంపల్లి, జూలై 08 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ పూల మాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్ మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్ , కీర్తి సంజూ, నల్ల నగేష్,కొమ్ము లక్ష్మణ్, అజన్,నవీన్, అరుణ్, శ్రీకాంత్, మహేష్ యూత్ నాయకులు పాల్గొన్నారు.


## మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల :** మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.మంగళవారం జిల్లాలోని వెల్గటూర్ మండలంలోని చేగ్యాం గ్రామంలో డిఆర్డీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాస్ ప్లాంటేషన్

# వైద్యం వికటించి బాలింత మృతి

- డాక్టర్ శ్వేతా ప్రియాంక నిర్లక్ష్యమేనని బంధువుల, గ్రామస్తుల ఆరోపణ
- ప్రాణం ఖరీదు రూ.12 లక్షలు
- చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఘటన






చౌటుప్పల్, జూలై 8 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రియాంక హాస్పిటల్‌లో బాలింత మృతి చెందిన ఘటన కలకలం రేపుతోంది. నవ్వుతూ డెలివరీ కోసం ఆసుపత్రికి వచ్చిన రవ్వ రమ్య ( 30) అనే గర్భిణి, చికిత్సలో భాగంగా ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లిన గంటలోనే మృతి చెందినట్లు బంధువులు, గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం డెలివరీ కోసం రామన్న పేట మండలం వెల్లంకి కి చెందిన రమ్యను ఆసుపత్రిలో చేర్పించామన్నారు. రమ్యను పరిశీలించిన డాక్టర్ శ్వేత ప్రియాంక తక్షణమే ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులకు సూచించినట్లు బంధువులు తెలిపారు. ఆపరిషన్ అనంతరం తల్లి, బిడ్డ క్షేమంగా ఉందని వైద్యురాలు ప్రియాంక చెప్పారని కొద్ది సేపటికే రమ్యకు పల్స్ రేట్ పడిపోయిందని, రక్తస్రావం, అవుతుందని హడావిడి చేస్తూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించాలంటూ డాక్టర్ చెప్పడంతో డాక్టర్ సూచన మేరకు రమ్య ను హైదరాబాద్ తరలించమన్నారు. హైదరాబాదులో రమ్యను పరీక్షించిన డాక్టర్లు అప్పటికి చనిపోయినట్లు నిర్ధారించారు. తల్లి బిడ్డ క్షేమంగానే ఉంది అని డాక్టర్ చెప్పిన కొద్దిసేపటికి పల్స్ రేట్ పడిపోవడం, రక్తస్రావం కావడం ఏంటని రమ్య మృతికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బంధువులు, గ్రామస్తులు ఆరోపిస్తూ ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు.

**- ప్రాణం ఖరీదు రూ. 12 లక్షలు**

ఆందోళన చేపట్టిన మృతురాలి బంధు వులను సమాధానపరిచేందుకు ప్రయత్నించినప్పటికీ వైద్యురాలిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భీష్మించారు. దీంతో ఆస్పత్రి యాజమాన్యం కొందరు పెద్దమనుషులను రంగంలోకి దింపగా నష్టపరిహారంగా రూ.12 లక్షలు చెల్లించేలా ఒప్పించి రాజీకుదిరిచ్చారని సమాచారం.

**ఆసుపత్రి యాజమాన్యం స్పందించలేదు**

మహిళ మృతి చెందిన వివరాల కోసం ప్రియాంక ఆసుపత్రి యాజమాన్యం ను చరవాణి ద్వారా సంప్రదించగా వారు స్పందించలేదు.

## నగరంలోని సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు ఫోన్ కాల్

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని సిటీ సివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. సిటీ సివిల్ కోర్టులో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కోర్టు కార్యకలాపాలను నిలిపివేశారు. కోర్టు సిబ్బందిని బయటకు పంపించేశారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. చీఫ్ మెజిస్ట్రేట్ కార్యాలయాన్ని మూసివేశారు. న్యాయవాదులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

## తెలంగాణలో రాబోయే మూడురోజుల వర్షాలు

**హైదరాబాద్ :** తెలంగాణలో రాబోయే మూడురోజుల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ క్రమంలో ఈ మూడు జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది.బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని.. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొంది.

## సిటీ సివిల్ కోర్టుకు బెదిరిపులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో బాంబు బెదిరింపు కలకలం రేపింది. పాతబస్తీలోని సిటీ సివిల్ కోర్టులో బాంబు పెట్టామంటూ బెదిరింపులు వచ్చాయి. బాంబు బెదిరింపుతో కోర్టు కార్యకలాపాలు నిలిపివేశారు. చీఫ్ మెజిస్ట్రేట్ సూచనతో కోర్టు మూసివేశారు. సమాచారం అందుకున్న వెంటనే డాగ్, బాంబు స్క్వాడ్‌తో సిటీ సివిల్ కోర్టులో తనిఖీలు చేపట్టాయి. కోర్టులో బాంబు ఉందని బెదిరింపులు రావడంతో అడ్వకేట్లు, లాయర్లు, క్లైంట్స్ కోర్టు బిల్డింగ్ ప్రాంగణం నుంచి బయటకు పరుగులు తీశారు. కొన్ని రోజుల కిందట బేగంపేట ఎయిర్ పోర్టుకు సైతం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆ సమయంలో దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లు, హాస్పిటల్స్ లో బాంబులు పెట్టామంటూ బెదిరింపులు వచ్చాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లోనూ బాంబులు పెట్టాం, పేల్చివేస్తామని గతంలో బెదిరింపులు వచ్చాయి. తాజాగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో బాంబులు పెట్టారని బెదిరింపు మెయిల్స్ రావడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. రాజ్‌భవన్, జింఖానా క్లబ్, సిటీ సివిల్ కోర్టు, సికింద్రాబాద్ సివిల్ కోర్టుల్లో బాంబులు పెట్టామంటూ మెయిల్స్ వచ్చాయని సిటీ పోలీసులు మంగళవారం తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన బాంబు స్క్వాడ్స్, డాగ్ స్క్వాడ్స్‌తో క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి.

**ఊపిరి పీల్చుకున్న పోలీసులు**

'అబీదా అబ్దుల్లా' అనే పేరుతో ఉన్న ఈ-మెయిల్ ఐడీ నుంచి ఈ బెదిరింపు సందేశాలు వచ్చాయి. సిటీ సివిల్ కోర్టు, జింఖానా క్లబ్‌లో ఆర్‌డీఎక్స్, ఐఈడీ వంటి శక్తివంతమైన పేలుడు పదార్థాలు అమర్చామని, అవి కొద్దిసేపట్లో పేలిపోతాయని మెయిల్‌లో హెచ్చరించారు. దీంతో అధికారులు వెంటనే కోర్టు కార్యకలాపాలను నిలిపివేసి, న్యాయవాదులు, సిబ్బంది, ప్రజలను ప్రాంగణం నుంచి ఖాళీ చేయించారు.సమాచారం అందుకున్న బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు హుటాహుటిన బెదిరింపులు వచ్చిన అన్ని ప్రాంతాలకు చేరుకున్నాయి. సుమారు మూడు గంటల పాటు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. ఈ సోదాల్లో ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో బెదిరింపులు బూటకమని నిర్ధారించారు. దీంతో అధికారులు, నగర ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు.



**రామన్నపేట జూలై 8 ప్రజా జ్యోతి.** రామన్నపేట మండల కేంద్రంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలయసి నివాళులర్పించినార. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ జిల్లా, కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజు రెడ్డి, గోదాస్ పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, జిల్లా వెంకటేశం, సాల్వేర్ లింగం, కొత్తపల్లి అబ్రహం కుమార్, కోట సుధాకర్, మొహమ్మ ద్ బషీర్ దౌల, గురుకుశివ, ఆముద లక్ష్మణ్, లెంకల ప్రవీణ్ ,చొల్లేటి పాండు రంగాచారి, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, వినముల సందీప్, దుర్యోధన్ ,నోముల చిరంజీవి, మహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ అజార్ ఈ నాయ తుల బేగ్, మేడి శంకర్, గుంటి శ్రీనివాస్, అక్కినేని రవీందర్, గరిసె రవి, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ కాలనీలో మురుగు కాలువలు సబ్ రోడ్లు ఏర్పాటు చేయాలి.



**చిట్యాల జూలై 08(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో మురుగు కాలువలు సబ్ రోడ్లు ఏర్పాటు చేయాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ దందు శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేసిన భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అనంతరం మాట్లాడుతూ కాలనీలో మురుగు కాలువలు సబ్ రోడ్లు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడంతో డ్రైనేజ్ వాటర్ వీధుల్లో చేరి దోమలు బెడద ఎక్కువైందని కమిషనర్ వెంటనే డ్రైనేజ్, సబ్ రోడ్లను మంజూరు కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు.తదనంతరం భాగ్యనగర్ కాలనీలో ఖాళీ స్థలాలలో మద్యం సేవిస్తూ కాలనీవాసులకు ఇబ్బంది కలిగిస్తున్నారని వాటిని అరికట్టడం కోసం పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని చిట్యాల ఎస్ఐ రవికుమార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొంతం యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుత్తా సతీష్ రెడ్డి,ఉపాధ్యక్షులు గంజి యాదగిరి,కోశాధికారి గంజి శ్రీనివాస్,కుకుడాల గోవర్ధన్,బోల్లోజు సాంబమూర్తి, భీమపాక లింగస్వామి,చెరుపల్లి గోవర్ధన్,అంతటి వెంకటేష్,వడ్డేపల్లి నరసింహ,కర్నాటి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు